మార్చి 16న జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు

అంబర్‌పేట, ఫిబ్రవరి 22: గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు మార్చి 16వ తేదీన నిర్వహించేందుకు ఎన్నికల కమిటీ నిర్ణయించింది. అలాగే అనుబంధ మైసమ్మ ఆలయ కమిటీ ఎన్నికలు కూడా అదే రోజు నిర్వహిస్తున్నట్లు కమిటీ కన్వీనర్ బి.వినోద్‌కుమార్, సభ్యులు ఎ.రామాగౌడ్, హెచ్.బి. వల్లబ్, ఎ.లక్ష్మీపతి, ఎ. రాజమల్లు తెలిపారు. ఫిబ్రవరి 24, 25 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో స్వీకరించడం జరుగుతుం దని తెలిపారు. ఫిబ్రవరి 27వ తేదీన నామినేషన్ల పరిశీలన, మార్చి 1, 2 తేదీలలో నామినేషన్ల ఉపసంహరణ, మార్చి 2వ తేదీ సాయంత్రం 5 గంటలకు అభ్యర్థుల ప్రకటన ఉంటుందని చెప్పారు. మార్చి 3వ తేదీ నుంచి 14వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు అభ్యర్థుల ప్రచారం, మార్చి 16వ తేదీ ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో పోలింగ్ జరుగుతుందని వెల్లడించారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఎన్నికల ప్రతినిధులు వివరించారు.

అలరించిన సంగీత కచేరీ

నాదప్రభ ఆధ్వర్యంలో భజన సేయ రాదా శీర్షికన నాంపల్లిలో గల పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం జరిగిన సంగీత కచేరీ సంగీత ప్రియులను ఓలలాడించింది. సంగీత గురువు జొన్నలగడ్డ సత్య శ్రీరామ్ నేతృత్వంలో జరిగిన ఈ కచేరీలో కృష్ణరామ హరి, రామచంద్ర భావయామి తదితర కీర్తనలకు హార్మోనియం రాఘవ, తబల శ్రీరామ్, కస్తూరి లలిత్ కుమార్ భార్గవ్, వయోలిన్‌పై తల్లాప్రగడ షణ్ముఖ శ్రీవాస్తవలు సహకారం అందించి సంగీత ప్రియుల కరతాళధ్వనులందుకున్నారు.

– తెలుగు యూనివర్సిటీ, ఫిబ్రవరి 22

ప్రజలకు అన్నివేళ ల్లో వైద్యం అందించాలి

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన గోల్కొండ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్న తీరుపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజలకు అన్నివేళల్లో వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని సూచించారు. ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ పీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఫిబ్రవరి 22

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

జలమండలి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● జలమండలి అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వెంకటేశ్

గోల్నాక, ఫిబ్రవరి 22 :నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అధికారులు ఆదేశించారు శనివారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో ఆయన విస్తృతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా ఏర్పాటు చేస్తున్న మంచినీటి, డ్రైనేజీ పైప్ లైన్ల పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఆయన సూచించారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు కొత్త అభివృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అంబర్పేట , బాగ్‌అంబర్‌పేట, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ డివిజన్లలో కొత్తగా ప్రతిపాదించిన పనుల నిర్మాణాలకు అంచనా వ్యయాన్ని సిద్ధం చేయాలని తెలిపారు. అంతే కాకుండా పనులు చేపడుతున్న సమయంలో ప్రజలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇక భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ల వ్యవస్థను ఆధునీకరించాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సూచించారు. ఎండాకాలం నేపథ్యంలో మంచినీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తూ కలుషిత మంచినీటి సమస్యతో పాటు లో ప్రెషర్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జలమండలి అధికారులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, అధ్యక్షుడు మాడిశెట్టి సదానందంగుప్తా తదితరులు

అబిడ్స్ ఫిబ్రవరి 22 : పురాణాపూల్ రహీంపురా శ్రీ శంకరజీ హనుమాన్ జి కల్యాణ మండపంలో మహా శివ రాత్రిని పురస్కరించుకొని శ్రీ మహా శివ రాత్రి జాగరణ భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు శ్రీ మహా శివ రాత్రి జాగరణ సేవా సమితి అధ్యక్షుడు మడిశెట్టి సదానందం గుప్తా, దేవాలయ ఎగ్జిక్యూటివ్ అధికారి బి. పూర్ణచందర్ రావు అన్నారు. శనివారం గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజా సింగ్‌ను కలిసి మహోత్సవ వాల్ పోస్టర్‌ను మడిశెట్టి సదానందం గుప్తా ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పండుగ రోజున దేవాలయంలో పూర్తిగా విద్యుత్ దీపాలు, పువ్వులు, పచ్చ తొరణాలతో అలంకరణ, వానర సేనా విగ్రహాల తోపాటు కల్యాణ మండపంలో వేదికపై దశావతారాలు, మహా విష్ణు విశ్వరూపం, సకల దేవతల దర్బార్, మహా ఏనుగుల విగ్రహాలు, పార్వతి పరమేశ్వరుల విగ్రహాలు, శివ పార్వతుల, పంచముఖ అంజనేయ, తిరుమల వెంకటేశ్వర స్వామి తదితర వేషధారణలు, నృత్యాలు, మా వైష్ణో దేవి జాగరణ మండల్ ద్వారా భజనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. గురువారం మధ్యాహ్నం అన్నదానం ఉంటుందన్నారు. సేవ సమితి ప్రధాన కార్యదర్శి ఎస్. రాజన్ కుమార్, అదనపు కోశాధికారి సచిన్ రాజ్ సింగ్, యాద శ్రీనివాస్‌గుప్తా, గోపాల్‌సింగ్, వ్యాఖ్యత వి. మల్లేశ్‌యాదవ్, జంగంపాండు, చుక్క నవీన్, ఏ. శ్రీనివాస్ గుప్తా ,సందీప్ గుప్తా, రవి కుమార్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌నారాయణముదిరాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజును సన్మానిస్తున్న పరమేశ్వరరావు

అబిడ్స్ ఫిబ్రవరి 22: ఎన్నో సంవత్సరాలుగా డాక్టర్ రాజ్‌నారాయణముదిరాజ్ చేసున్న సమాజ సేవ అభినందనీయమని అంతర్జాతీయ సంస్థ యునెస్కో క్లబ్స్ ఇన్ సౌత్ ఇండియా రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీ రామనాథం పరమేశ్వరరావు అన్నారు. శనివారం హైదరాబాద్‌లో శ్రీ పరమేశ్వర ఆధ్వర్యంలో డాక్టర్ రాజ్‌నారాయణముదిరాజ్ ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ నాట్ ఎక్సెస్ అమెరికా అవార్డు పొందిన సందర్భంగా ఆ యనకును అభినందించారు. గత నాలుగు శతాబ్దాలు గా పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, పొగాకు వ్యతిరేక, ధూమపానం, మాదకద్రవ్యాలపై అవగాహన ఉచిత శిబిరాలతో పాటు విద్యార్థి యువజన సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నందుకు సన్మానించినట్లు తెలిపారు. రాజ్‌నారాయణ ముదిరాజ్ ప్రస్తుతం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ సేవలందిస్తున్నారు.

డిప్యూటీ కమిషనర్ లావణ్యకు శుభాకాంక్షలు

జీహెచ్ఎంసీ నూతన డిప్యూటీ కమిషనర్ లావణ్యకు పుష్పగుచ్ఛంఅందించి శుభాకాంక్షలు తెలుపుతున్న లక్ష్మణరావు తదితరులు

అబిడ్స్, ఫిబ్రవరి 22 : జీహెచ్ఎంసీ సర్కిల్-14 డిప్యూటీ కమిషనర్ గా డి. లావణ్య పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన విద్యాధర్ ను కొన్ని రోజుల క్రితం బదిలీ చేయగా ఆయన స్థానంలో లావణ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ రావు లావణ్యను ఆమె కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ గోశా మహల్ నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలు పెరిగిపోయాయని వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. బండారు హరి, నరేశ్, అశ్విని పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించిన గోషామహల్ నియోజకవర్గం పార్టీ నాయకుడు ఆశిశ్‌కుమార్‌యాదవ్

అబిడ్స్ ఫిబ్రవరి 22 : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు యువ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో శనివారం చేరారు. ఈ సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆశిశ్‌కుమార్ యాదవ్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల వారు నిరాశకు గురవుతున్నారని తెలిపారు. చెప్పిన ఏ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తమ పార్టీ తిరిగి అఖండ విజయం సాధించడంతో పాటు అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు.

పేద రోగులకు సేవలందించడంలోనే నిజమైన సంతృప్తి

ఉస్మానియా దవాఖానలో గోడలను శుభ్రపరిచి రంగులు వేస్తున్న ఐటీ ఉద్యోగులు, పర్యవేక్షిస్తున్న దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్ సహాయ్

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 21: ప్రభుత్వ దవాఖానలలోని పేద రోగుల సౌకర్యార్థం సేవలందించడంలోనే నిజమైన సంతృప్తి ఉందని పలువురు ఐటీ ఉద్యోగులు పేర్కొన్నారు. శనివారం ఉస్మానియా దవాఖానలో విప్రోకేర్స్ ఐటీ ఉద్యోగులు, హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ల ఆధ్వర్యంలో దవాఖాన లోని ఓపీ బ్లాక్, కులీకుతుబ్ షా భవనం తదితర ప్రాంతాలలో వారు శ్రమదానంలో భాగంగా ఐటీ ఉద్యోగులు బ్రష్ పట్టి గోడలకు పెయింటింగ్ వేశారు. నిత్యం కంప్యూటర్లతో పోటీపడే ఐటీ ఉద్యోగులు వీకెండ్ లో భాగంగా ఒక్కరోజు పేద రోగులకు సేవలు అందించాలనే తత్వంతో వివిధ కంపెనీలకు చెందిన ఐటీ ఉద్యోగులు విప్రో కేర్ ఫౌండేషన్లు 2003లో స్థాపించి తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ దవాఖానలలో పాత గోడలకు రంగులు వేసే కార్యక్రమంలో భాగంగా వీకెండ్‌లో ప్రతి శనివారం ఓ దవఖానను ఎంచుకొని వాల్ పెయింటింగ్ వేస్తున్నారు. సుమారు 60 మంది ఐటి ఉద్యోగులు,20 మంది హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సభ్యులు శుభ్రం చేసి రంగులు వేశారు. శనివారం ఉదయం ప్రారంభించిన ఈ కార్యక్రమానికి దవఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్‌సహాయ్, ఆర్ఎంఓ వన్ డాక్టర్ జయకృష్ణ, ఆర్ఎంవో డాక్టర్ మునావర్లు ఐటీ ఉద్యోగులతో కలిసి పెయింటింగ్ వేశారు. సుమారు 100 లీటర్లతో పెయింటింగ్ వేసి ఉత్సాహంగా పాల్గొన్నారు. విప్రో కేర్ ఫౌండేషన్ ఇన్‌చార్జి దే భారతి, సభ్యులునేహా, ప్రీతం, ఆరిఫ్, తేజ, దివ్య, స్వర్ణ కౌసల్య, ఉష, హేమంత్, సూపర్వైజర్ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ లా కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ : వివిధ లా కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీకాం ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ, తదితర కోర్సుల మూడో సెమిస్టర్, ఎల్ఎల్ఎం మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును వచ్చే నెల 11లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుంతో ఈ నెల15 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను మా ర్చి, ఏప్రిల్ నెలల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైటట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా తేదీల ఖారారు

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్, బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలతో పాటు బీపీఈడీ వన్ టైం చాన్స్ పరీక్షల ను వచ్చే నెల 6 నుంచి నిర్వహించనున్న ట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

పీజీ డిప్లామా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ డిప్లామా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు సెమిస్టర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పా రు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

కృష్ణా జలాలను దోచుకుంటున్నా పట్టదా..

చోద్యం చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : బీఆర్ఎస్ నేత నాగేశ్ ముదిరాజ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత నాగేశ్ ముదిరాజ్

ముషీరాబాద్ , ఫిబ్రవరి 22 : కృష్ణానది జలాలను ఏపీ ప్రభుత్వం దోపిడీ చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నేత నాగేశ్ ముదిరాజ్ ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్ రావు కృష్ణాజలాలపై మాట్లాడేంతవరకు ప్రభుత్వానికి సోయిలేకుండా పోయిందని ఉన్నారు. శనివారం రాంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కృష్ణాజలాల వాడకంపై నిర్వహించే సమావేశానికి హరీష్‌రావును ఆహ్వానించాలని కోరారు. పది సంవత్సరాలుగా మంత్రిగా, భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్‌రావుకు అపారమైన అనుభవం ఉంద ని, ఆయన అనుభవాన్ని తీసుకొని తెలంగాణలో రైతులకు సాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి కోరారు. హరీష్ రావు సూచనలు సలహాలు తీసుకుంటే తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే తక్షణం ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించాలని అన్నారు. కేంద్ర మంత్రులు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని, వారికి తెలంగాణ పట్ల చిత్తశుద్ధి ఉంటే చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణం నీటితరలింపును కేంద్రం నిలిపివేయాలని కో రారు. కాంగ్రెస్ ఎన్నికల ముం దు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు.

బీఆర్ఎస్ నేత శ్యామ్ మృతి

అంబర్‌పేట, ఫిబ్రవరి 22: నల్లకుంట డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె. శ్యామ్(గోల్నాక శ్యామ్) అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మృతి చెందా రు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు శిష్యుడైన శ్యామ్ కొన్ని సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేశారు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరిన శ్యామ్ డివిజన్ స్థాయిలో పలు పదవులను నిర్వహించారు. గత కొంత కాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న శ్యామ్ శనివారం తెల్లవా రుజామున తుది శ్వాస విడిశారు. శ్యామ్ వయసు 59 సంవత్సరాలు, ఆయనకు భార్య భాగ్య, కూతురు సరళ, కుమారుడు దుర్గాప్రసాద్ ఉన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేశ్, కోటం అనిల్‌కుమార్, రావుల సుధాకర్, బీజేపీ నాయకులు కేజే బాబు, ఆనంద్‌కుమార్ తదితరులు శ్యామ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు హ్రా స్ పెంట హిందూ శ్మశాన వాటికలో అంత క్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

దారి దోపిడీ నిందితుల అరెస్ట్

చార్మినార్, ఫిబ్రవరి 22 : బంధువుల ఇంటికి వెళ్తున్న వ్యక్తులను అడ్డగించి ద్విచక్ర వాహనాన్ని దొంగిలించిన నిందితులను మీర్‌చౌక్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. అబిడ్స్ చిరాగ్ అలీ లైన్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ రావుఫ్(26)తన స్నేహితుడు సి సూర్య క్రాంతితో కలిసి గురువారం తెల్ల వారుజామున ద్విచక్ర వాహనం హోండా యాక్టీవాపై శాలిబండ లో ఉంటున్న వారి బంధువుల ఇంటికి వెళ్తున్నారు. అదే సమయంలో మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ కు ఫోన్ రావడంతో బీబీ బజార్ క్రాస్ రోడ్ లో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని పక్కకు నిలపాడు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న సయ్యద్ అలీ (28), షేక్ అర్మాన్ అలీ (19) లు బాధితులకు కత్తి చూపిస్తూ వారి వద్ద ఉన్న నగలు, నగదు ఇవ్వాలని బెదిరించారు. అంతటితో ఆగ కుండా బాధితుల వద్ద ఉన్న యాక్టీవా ను తీసుకుని పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు. సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ద్విచక్ర వాహనాన్ని, యమహా ఎఫ్ జెడ్ వాహనాలను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్ తో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్

అభివృద్ధి పనులు ప్రారంభం

అబిడ్స్ ఫిబ్రవరి 22 :ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు గోషా మహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. రాజా సింగ్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో నూతనంగా నిర్మించ తలపెట్టిన అభివృద్ధి పనులను ఆయన కార్పొరేటర్లు రాకేశ్ జైస్వాల్, లాల్ సింగ్, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లోని అనేక ప్రాంతాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనుల నాణ్యత పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు ఏ విధమైన సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు పాటుపడుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి. గోపాల్, రవీందర్ సింగ్, శైలేందర్ యాదవ్, వెంకటేశ్ యాదవ్, ఎం కృష్ణ, గణేశ్ యాదవ్, ఆనంద్ జైన్, మయూర్, రాజేశ్, అనిల్, రఘు, రేణుక, రామకృష్ణ, నందకుమార్, జగపతి, మహేందర్, శంకర్, భారత్, హరి నాథ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కమిషనర్ కాచిగూడ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ తనిఖీ

కాచిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో తనిఖీ చేస్తున్న నగర ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వప్రసాద్

కాచిగూడ, ఫిబ్రవరి 22: పోలీస్ స్టేషన్‌కి వచ్చే వాహ న దారుల కేసుల పరిష్కారం కోసం పోలీసులు త్వరితగతిన న్యాయం చేయాలని నగర ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ పి. విశ్వప్రసాద్ సూచించారు. కాచి గూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వ హించా రు. అనంతరం ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసుల విషయాలను ఏసీపీ సంపత్ కుమార్‌ని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారుల పట్ల ట్రాఫిక్ సిబ్బంది క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. ట్రాఫిక్ సిబ్బంది ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండాలని పేర్కొ న్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదు ఫిర్యాదు దారుల కేసులలో న్యాయం లభించే లా చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాస్, ఎస్ ఐలు శ్రీకాంత్, గఫర్, ఏఎస్ఐ లు అనిల్ గౌడ్, విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వరల్డ్ కరాటే ఫెడరేషన్ జడ్జ్‌గా సయ్యద్ ఇఫ్తికార్ హుస్సేన్

వరల్డ్ కరాటే ఫెడరేషన్ జడ్జ్‌గా సయ్యద్ ఇఫ్తికార్ హుస్సేన్ ఎన్నికయ్యారు. ఓ హోటల్లో జరిగిన వరల్డ్ కరాటే ఫెడరేషన్ కమిటీ జడ్జ్ పరీక్ష లో పాల్గొని ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇఫ్తికార్ హుస్సేన్ మాట్లాడుతూ.. కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు హ్యాంషి భరత్ శరం, ప్రధాన కార్యదర్శి షిహాన్ సంజీవి జాంగ్ర టీఎస్ కేడీఏ అధ్యక్షుడు మాషెస్ గౌడ్, షిహాన్, డి.విజయ్‌కుమార్ సహకారంతో విజయం సాధించినట్లు పేర్కొన్నారు.

– అబిడ్స్ ఫిబ్రవరి 22

టోలిచౌకిలో కార్వాన్ ఎమ్మెల్యే పర్యటన

మెహిదీపట్నం, ఫిబ్రవరి 22: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి వారి అభివృద్ధికి అన్నివేళలా కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. శనివారం టోలిచౌకి నాన్న నగర్ డివిజన్లో ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ కార్పొరేటర్ నసీరుద్దీన్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రంజాన్ ఏర్పాట్ల గురించి స్థానికులు ఎమ్మెల్యేకు విన్నవించారు. ప్రజలకు రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

టోలిచౌకిలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

విడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు

ప్రజలకు అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయడానికి అన్ని రకాలుగా